# ప్రభుత్వ వైద్య కళాశాల, ఒంగోలు - ప్రకాశం జిల్లా

ఆర్.సి.నెం.3411/జి.యం.సి.-ఒంగోలు/2025, తేది:11-09-2026

## పత్రికా ప్రకటన

డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ మరియు శ్రీయుత ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, జిల్లా సెలక్షన్ కమిటీ, ఒంగోలు వారి ఆదేశముల మేరకు ప్రభుత్వ వైద్య కళాశాల, ఒంగోలు - ప్రభుత్వ వైద్యశాల, ఒంగోలు - ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఒంగోలు - ప్రభుత్వ స్కూల్ అఫ్ నర్సింగ్, ఒంగోలు నందు ఖాళీ అయినటువంటి వివిధ పోస్టుల నియామకమునకు సంబంధించి నోటిఫికేషన్ నెం.1/2025 ను తేదీ 3-3-2025 న విడుదల చేసినాము. తదనంతరము తాత్కాలిక మెరిట్ లిస్ట్ మరియు తుది మెరిట్ లిస్టులు ప్రకాశం జిల్లా వెబ్ సైట్ ద్వారా విడుదల చేయడము జరిగినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.నెం.7, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తేది:18-4-2025 షెడ్యూల్డ్ కులములను గ్రూపు-1, గ్రూపు-2, మరియు గ్రూపు-3 గా వర్గీకరిస్తూ ఉత్తర్వులు విడుదల చేసినారు. అందుకు అనుగుణముగా నియామకం నోటిఫికేషన్ నెం.01/2025 నందు తెలియ చేసిన రోస్టర్ పాయింట్లు సవరించి సమాచారము నిమిత్తము సవరణ విడుదల చేసినాము. అదే విధముగా ఇదివరకు విడుదల చేసిన మెరిట్ లిస్టులు కూడా తదనుగుణముగా సవరించి ఇప్పుడు విడుదల చేయు చున్నాము. **ఈ సవరించిన మెరిట్ లిస్టులకు సంబంధించి ఎటువంటి అభ్యంతరములు స్వీకరించబడవు అలాగే ఎటువంటి మార్పులు, చేర్పులు చేయబడవు.ఇది తుది మెరిట్ లిస్ట్ గా భావించవలెను.** ఈ మెరిట్ లిస్టుల ఆధారముగా అభ్యర్థులను ఎంపిక చేయడము జరుగునని తెలియ పరచటమైనది.

కావున అభ్యర్థులు సవరించిన తుది మెరిట్ లిస్టులను ప్రకాశం జిల్లా (http://prakasam.ap. gov.in/notice category/recruitment/) మరియు మార్కాపురం జిల్లా (http://markapuram.ap. gov.in/notice category/recruitment/) వెబ్ సైట్ ద్వారా విడుధుల చేయటమైనది. కనుక అభ్యర్థులు ఎవరైతే ఆయా పోస్టులకు దరఖాస్తు చేసి ఉన్నారో వారి అందరికి తెలియచేయడము కోసం ఈ ప్రకటన విడుదల చేయుచున్నాము.

Shiva 11/9/26

అదనపు వైద్య విద్య సంచాలకులు/ప్రిన్సిపాల్
ప్రభుత్వ కళాశాల, ఒంగోలు

11/9/26

అన్ని దినపత్రకలు తగు సమాచారం నిమిత్తం మరియు ప్రకటన నిమిత్తము.

నకలు శ్రీయుత ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, ఒంగోలు వారికి.

నకలు డి.పి.ఆర్.ఓ., ఒంగోలు వారికి.

నకలు డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆ.ప్ర., విజయవాడ వారికి